క్లుప్తంగా

ధ్యానంపై శిక్షణ


ఉచిత ధ్యాన శిక్షణ ఇస్తున్న రామారావు

వీరవాసరం: వీరవాసరంలో శ్రీసీతారామ స్వామి దేవస్థానం ప్రాంగణంలో మండల పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత ధ్యాన శిక్షణ ఆదివారం నిర్వహించారు. విజయవాడకు చెందిన సీనియర్ పిరమిడ్ మాస్టర్ ఎస్.రామారావు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ బ్రహ్మర్షి పత్రీజీ ప్రబోధించిన శ్వాస మీద ధ్యాస ఉంచి ధ్యానం చేయాలని, మాట మీద ధ్యాస ఉంచి మాట్లాడాలని, ధ్యానం సర్వరోగ నివారిణి, ధ్యానం సర్వభోగకారిణి, ధ్యానం సత్య జ్ఞానప్రసాదిని అన్నారు. ప్రతిఒక్కరూ ధ్యానసాధనతో పాటు స్వాధ్యాయం, సజ్జన సాంగత్యం, సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. జిల్లా కో–ఆర్డినేటర్ కేవీడీ ప్రసాద్, ఎం.కృష్ణారావు సన్నిధి ఉదయ్, కె.మోహన్, వర్రె కృష్ణవేణి, సబ్బారపు కమల సామూహిక ధ్యానంలో పాల్గొన్నారు.

వైభవంగా కుసుమ హరనాథ్ కల్యాణం


కుసుమ హరనాథ్‌ల లీలా కల్యాణం దృశ్యం

ఆకివీడు: సకల జనుల సుఖసంతోషాల కోసం కుసుమ హరనాథ్‌ల లీలా కల్యాణం స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మందిరంలో ఆదివారం వైభవోపేతంగా జరిగింది. ఆయా దంపతులు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఆధ్యాత్మిక గురువులైన హరనాథ్, కుసుమ దంపతులు 82వ వార్షిక కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించామని నిర్వాహకులు కాకర్ల దాసు చెప్పారు. తొలుత స్వామికి దివ్య హారతి, గ్రామోత్సవం నిర్వహించామన్నారు. కల్యాణోత్సవానికి పలు జిల్లాల నుంచి భక్తులు హాజరయ్యారు. అనంతరం అఖండ అన్నసమారాధన చేశారు. గుర్రం సుబ్బారావు, కాకర్ల దాసు దంపతుల్ని సత్కరించారు.

నేడు కోలమూరులో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

ఉండి: ప్రజారోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సోమవారం కోలమూరులో నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 గంటలకు డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.

ఘనంగా పాస్టర్స్ డే వేడుకలు


చెరుకువాడలో పాస్టర్ జార్జ్‌ముల్లర్ దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

ఉండి: చెరుకువాడలో పాస్టర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం గ్రామంలోని పెదపేట బాప్టిస్ట్ చర్చిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాస్టర్ ఎన్.జార్జ్‌ముల్లర్, సిస్టర్ మేరీ శాంతకుమారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాస్టర్స్ సమాజానికి చేస్తున్న సేవలను గుర్తు చేశారు. అనంతరం పాస్టర్ జార్జ్‌ముల్లర్ మాట్లాడుతూ మనుషుల్లో, మంచి మానవత్వాన్ని పెంపొందించేలా తమ జీవితాన్ని త్యాగం చేసేవాడు పాస్టర్ అని అన్నారు. స్థానిక సంఘ పెద్దలు, స్త్రీల సమాజం, యూత్, సంఘస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

72 మందికి కంటి పరీక్షలు


శిబిరంలో కంటి పరీక్షలు చేస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం (టీఓసీ): లయన్స్ క్లబ్ ఆఫ్ తాడేపల్లిగూడెం ఆధ్వర్యంలో ఆదివారం కడకట్లలోని జనతా చారిటబుల్ ట్రస్ట్ ఆవరణలో అధ్యక్షుడు వంగపండు రామ్మోహన్‌రావు పర్యవేక్షణలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. నిడదవోలు రాజేశ్వరి రామకృష్ణ నేత్ర వైద్యశాల వైద్య బృందంతో 72 మందికి కంటి పరీక్షలు చేశారు. ఉచిత ఆపరేషన్లు నిమిత్తం 11 మందిని ఆసుపత్రికి పంపారు. 20 మందికి ఉచితంగా కళ్లజోళ్లు అందించేందుకు నిర్ణయించారు. శిబిరాన్ని డాక్టర్ ఎం.రాజ్‌పాల్ ప్రారంభించారు. లయన్స్ సర్వీస్ డే సందర్భంగా పేద కుటుంబానికి కిరాణా సరుకులు అందజేశారు. వక్తలు మాట్లాడుతూ త్వరలో డయాబెటీస్ క్యాంప్ నిర్వహించి, ఉచితంగా మందులు అందజేస్తామని వెల్లడించారు. కార్యదర్శి చిన్నం జగదీష్, కోశాధికారి జీడిగుంట హరిబాబు, ఎల్.నాగేశ్వరరావు పర్యవేక్షించారు.

జగన్ పాలనలో బీసీలకు ప్రాధాన్యత


బీసీ సంఘం ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న బీసీ సంఘ నాయకులు

కాళ్ల: బీసీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక స్థానం కల్పించారని బీసీ సంఘ జిల్లా అధ్యక్షులు సూరవరపు వెంకటాచార్యులు, నియోజవర్గ అధ్యక్షులు మన్నే నాగరాజు అన్నారు. కోపల్లెలో ఆదివారం బీసీ సంఘ ఆత్మీయ సమావేశం బీసీ సంఘం మండల అధ్యక్షులు పొట్లూరి రామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న వెంకటాచార్యులు, నాగరాజు మాట్లాడుతూ బీసీల అభివృద్ధి కోసం జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ఎంతో కృషి చేస్తున్నారన్నారు. బీసీలంతా ఐక్యంగా ఉండాలని బీసీలకు ప్రత్యేక స్థానం ఇచ్చిన ప్రభుత్వాలకు అండగా నిలవాలని సూచించారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా బీసీలకు సీఎం వైఎస్ జగన్ పెద్దపేట వేశారన్నారు. నియోజకవర్గంలో పీవీఎల్ నర్సింహరాజు ఆధ్వర్యంలో బీసీలకు ప్రత్యేక స్థానం ఇచ్చారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం బీసీలకు ఎన్నో అవకాశాలు కల్పించిందన్నారు. బీసీలంతా సీఎం వైఎస్ జగన్‌కు అండగా నిలవాలని కోరారు. బీసీల కులగణన జరగాలని కోరారు. విశ్వకర్మ యోజన పథకం ద్వారా బీసీలంతా లబ్ధి పొందాలని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఐక్యంగా ఉండి హక్కులు సాధించేందుకు ముందుండాలన్నారు. ఈ సమావేశంలో నూతన మండల కమిటీని పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు వీరమల్లు బోసు, మన్నె శ్రీనివాస్, కందుల హనుమ, ఆకివీడు, పాలకోడేరు, ఉండి, మండలాల కన్వీనర్లు నున్న గణపతి, బొక్కా రాంబాబు, అంగర రాంబాబు గులిపల్లి ధనుంజయ్, లంక భవాని, ముంజేటి రామకృష్ణ, కాపా రాజశేఖర్, బీసీ సంఘం జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సంగీత ధ్యానంతో మానసికోల్లాసం


సంగీత, నాద స్వర వాయిద్యాన్ని వినిపిస్తున్న పిప్పళ్ళ ప్రసాదరావు

ఆకివీడు: మనస్సు ప్రశాంతంగా ఉంటే మంచి ఆరోగ్యం లభిస్తుందని పిరమిడ్ స్పిరిచ్యువల్ సైన్సు అకాడమి కో–చైర్మన్ డాక్టర్ పీబీ ప్రతాప్‌కుమార్ అన్నారు. స్థానిక పతంజలి యోగారోగ్య కేంద్రంలో పిరమిడ్ స్పిరిచ్యువల్ ఆకివీడు శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సంగీత నాద ధ్యానం కార్యక్రమం జరిగింది. కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడుతూ ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చన్నారు. మరో ముఖ్యఅతిథి వానపల్లి బాబూరావు మాట్లాడుతూ ధ్యానం, యోగ వంటి సాధనాలు మన పూర్వీకులు మనకు అప్పగించారన్నారు. గత కొన్నేళ్లుగా పతంజలి, పిరమిడ్ కేంద్రాలు ప్రజల్లో మళ్లీ యోగా, ధ్యానం వంటివాటిపై శిక్షణ ఇవ్వడం అదృష్టమన్నారు. గాన తుంబర, ధ్యానరత్న పిప్పళ్ల ప్రసాదరావు మాట్లాడుతూ సంగీతం వింటేనే మనస్సు ఉత్తేజభరితమవుతుందన్నారు. అటువంటి సంగీతంతో కలిపి ధ్యానం చేయడం మనస్సుకు మరింత ఉల్లాసాన్ని అందిస్తుందన్నారు. ధ్యానరత్న ఉండ్రమట్ల సాంబశివరావు మాట్లాడుతూ మహిళలు ధ్యానంపై ఆసక్తి చూపితే ఆ కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. స్థానిక ధ్యాన గురువు ఉండ్రమట్ల కనకదుర్గ సభకు హాజరైనవారందరికీ భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో పలువురు యోగా గురువులు, ధ్యాన గురువులు, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

చిలుకూరు ఆర్‌అండ్‌బీ రోడ్డుకు మరమ్మతులు


చిలుకూరులో రోడ్డు మరమ్మతు పనులను పర్యవేక్షిస్తున్న సర్పంచ్ వెంకటసోమరాజు

ఉండి: మహదేవపట్నం, చిలుకూరు ఆర్‌అండ్‌బీ రోడ్డు గత వర్షాలకు అధ్వానంగా మారడంతో గ్రామ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ముదునూరి వెంకటసోమరాజు రోడ్డు మరమ్మతులకు ఆదివారం నడుంబిగించారు. గ్రామ పరిధిలో సుమారు కిలోమీటరు ఆర్‌అండ్‌బీ రోడ్డుపై అక్కడక్కడా నిలిచిన వర్షం నీటిని తొలగించి గుంతలను పొక్లెయిన్ సహాయంతో పూడ్చే కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి వేళల్లో గ్రామ ప్రజలతో పాటు వెలివర్రు, మహదేవపట్నం, గరగపర్రు, యండగండి తదితర గ్రామాలకు వెళ్లే ప్రజల ఇబ్బందులు గమనించి రోడ్డు మరమ్మతు పనులు చేపట్టినట్లు సర్పంచ్ వెంకటసోమరాజు తెలిపారు. అలాగే డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు సహకారంతో త్వరలోనే రోడ్డును పూర్తిస్థాయిలో నిర్మాణం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కూనపరాజు కృష్ణంరాజు, వేగేశ్న కృష్ణంరాజు తదితరులు పనులను పర్యవేక్షించారు.

బీసీల సంక్షేమానికి కృషి


పెదపుల్లేరులో సత్యనారాయణ దంపతులను సత్కరిస్తున్న గ్రామ పెద్దలు

ఉండి: జిల్లాలో బీసీల సంక్షేమానికి కృషి చేస్తానని బీసీ సంక్షేమ సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు, వైఎస్సార్ సీపీ నాయకుడు యడ్ల సత్యనారాయణ అన్నారు. ఆదివారం రాత్రి పెదపుల్లేరులో బీసీ సంఘ నాయకులు, గ్రామ పెద్దలు సత్యనారాయణ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలోనే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. బీసీల సంక్షేమానికి నిజంగా కృషి చేస్తున్న ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ బీసీల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. బీసీలు రాజకీయంగా ఎదగాలని, వారికి అన్ని రంగాల్లో రిజర్వేషన్‌లు కల్పిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి బీసీల అభ్యున్నతికి కృషి చేస్తోందన్నారు. బీసీలకు నిజమైన స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే లభిస్తున్నాయన్నారు. సర్పంచ్ కరణం పార్వతి, ఎంపీటీసీ సభ్యులు రాయి రావులమ్మ, రాష్ట్ర జానపద కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, గేదెల నర్సింహులు, పాటూరి దొరబాబు, అపిపకొండ నూకరాజు, పెద్దింటి నాగేశ్వరరావు, యలమంచిలి రమణ, వీఆర్వో దాసు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నీతిని బోధించే సినిమాలు కరువయ్యాయి


సదస్సులో మాట్లాడుతున్న ప్రముఖ సినీ దర్శకుడు సి.ఉమామహేశ్వరరావు

పాలకొల్లు అర్బన్: సమాజానికి నీతిని బోధించే సినిమాలు కరువయ్యాయని ప్రముఖ సినీ దర్శకుడు సి ఉమామహేశ్వరరావు అభిప్రాయపడ్డారు. పాలకొల్లు లయన్స్ కమ్యూనిటీ హాలులో ఆదివారం జరిగిన కదలిక ప్రగతిశీల ఆలోచనల వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. 1930లో వచ్చిన సినిమాలు మాలపిల్ల, రైతు బిడ్డ సినిమాలు సమాజానికి మంచి సందేశాన్ని అందించాయన్నారు. ప్రస్తుత వ్యాపార ధోరణితో చిత్రీకరిస్తున్నారే తప్ప సమాజానికి మంచి బోధించే అంశాలు ఉండడం లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే డా.సీహెచ్ సత్యనారాయణమూర్తి, కదలిక వ్యవస్థాపక అధ్యక్షుడు పోలిశెట్టి గోపాలకృష్ణ గోఖలే, సీపీఎం సీనియర్ నాయకుడు వలవల శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం


బూరుగుపల్లిలో బాధితులకు బియ్యం అందజేస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు

యలమంచిలి: అగ్నిప్రమాద బాధితులకు అండగా ఉండి ఇంటి నిర్మాణానికి సహాయం అందజేస్తానని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) హామీనిచ్చారు. బూరుగుపల్లి పంచాయతీ మట్టవానిచెరువులో శనివారం మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదంలో యాతం రాంబాబు, యాతం నరసింహారావులకు చెందిన తాటాకిళ్లు దగ్ధమైన సంగతి తెలిసిందే. బాధితులను ఆదివారం గోపి పరామర్శించారు. ప్రభుత్వం తరఫున బాధితులకు బియ్యం అందజేశారు. బాధితులకు ఇళ్ల స్థలం మంజూరు చేయించి, ఇల్లు కూడా ఇస్తామని చెప్పారు. ఇంటి నిర్మాణానికి తన వంతు సహాయంగా చెరో రూ.20 వేలు ఇస్తానని చెప్పారు. ఈ సందర్భంగా బాధితులు గోపీకి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆయన వెంట సచివాలయ మండల కన్వీనర్ ఓదూరి భాస్కరరావు వైఎస్సార్ సీపీ నాయకులు బోనం బులివెంకన్న, దేవరపు మల్లేశ్వరరావు, పెంటపాటి నూకరాజు, కడలి ఏడుకొండలు, ఆకుల సూర్యనారాయణ, సీహెచ్ శ్రీనివాస్, చెరుకూరి శ్రీరామమూర్తి, మామిడిశెట్టి చిన్నిబాబు, గోనిపాటి బాబూరావు, దొమ్మేటి శ్రీను, యాతం వెంకటేశ్వరరావు తహసీల్దార్ మాతా సునీల్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ఉత్సవాలు ఐక్యతకు చిహ్నాలు

పాలకొల్లు అర్బన్: ఉత్సవాలు యువజనుల మధ్య ఐక్యతకు చిహ్నాలుగా నిలుస్తాయని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పట్టణంలోని అల్లు వెంకట సత్యనారాయణ కాలనీలో ఉన్న న్న శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా ఆదివారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఈ అన్నసమారాధనను గుడాల గోపి ప్రారంభించి మాట్లాడారు. అలాగే ఆలయంలో లడ్డుపాట నిర్వహించగా రూ.28 వేలుకి వైఎస్సార్ సీపీ నాయకుడు మండెల ప్రసాద్ పాడుకున్నారు. ఉత్సవ కమిటీ టి.దుర్గాప్రసాద్, కందుల పాటి మోహన చలపతిరావు, ఎస్ సత్యనారాయణ (బాబి), వైఎస్సార్ సీపీ నాయకులు రావి నాగేశ్వరరావు, కాండ్రేకుల రాజేశ్వరి, జోగి వెంకటేశ్వరరావు, నిమ్మకాయల రామకృష్ణ, జోగాడ ఉమామహేశ్వరరావు, కొండేటి రవి తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత గుండె వైద్య శిబిరం

భీమవరం (ప్రకాశం చౌక్): మెంటేవారి తోటలోని అల్లూరి సీతారామరాజు, భగత్‌సింగ్ వైద్య సహాయ కేంద్రం (సుందరయ్య భవనం)లో మంగళవారం ఉదయం గుండె సంబంధిత వ్యాధుల ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వసుధ ఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాద్‌రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని తేజ హాస్పిటల్ అధినేత డాక్టర్ పానమండ చంద్రశేఖర వర్మ శిబిరంలో రోగులకు పరీక్షలు చేసి వైద్య సేవలు అందిస్తారన్నారు.

ఆర్థిక సాయం అందజేత

సాక్షి, భీమవరం: బాలికలు, మహిళలపై దాడులకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని రాజ్ ట్రస్ట్ అధ్యక్షుడు గంటా రాజ్‌కుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 7వ వార్డు లెప్రసీ కాలనీలో ఇటీవల మృతి చెందిన బాలిక సంతాప సభ నిర్వహించారు. ఈ సభలో బాధిత కుటుంబ సభ్యులకు ట్రస్ట్ తరఫున రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేశారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యేలేటి న్యూటన్, గంటా సుందర్ కుమార్, పట్టెం సుభాకర్, గొల్లా రాజ్‌కుమార్, పాలపర్తి జోనా తదితరులు పాల్గొన్నారు.

అడవి బాపిరాజుకు నివాళి


అడవి బాపిరాజుకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశం చౌక్): స్వాతంత్ర్య సమరయోధులు, రచయిత అడవి బాపిరాజు జయంతి కార్యక్రమాన్ని జిల్లా సర్వోదయ మండలి ఆధ్వర్యంలో పట్టణంలోని క్విట్ ఇండియా స్తూపం వద్ద ఆదివారం నిర్వహించారు. బార్ అసోసియేషన్ నూతన భవన ప్రాంగణంలో నిర్మించే పార్క్‌కు బాపిరాజు పేరుతో నామకరణం చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంవీ రమణను సర్వోదయ మండలి కన్వీనర్ చెరుకువాడ రంగసాయి కోరారు. దీనిపై రమణ మాట్లాడుతూ బాపిరాజు రచనలు పాఠకుల హృదయాల్లో నిలిచిపోయాయని, ఆయన పేరిట తప్పకుండా అసోసియేషన్ భవన ప్రాంగణంలో పార్కుకు నామకరణం చేస్తామన్నారు. బార్ అసోసియేషన్ సభ్యులు ఉండపల్లి రమేష్ నాయుడు, భట్టిప్రోలు శ్రీనివాసరావు, ఎస్‌కే చాన్ పాషా, వారణాసి రాధాకృష్ణ, పి.అమూల్యరావు, పి.రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

కుముదవల్లిలో అభివృద్ధి పనుల ప్రారంభం


కుముదవల్లిలో ఓహెచ్‌ఆర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న పీవీఎల్

పాలకోడేరు: కుముదవల్లి గ్రామాభివృద్ధికి సర్పంచ్ వంశీ కృష్ణంరాజు ఎంతో కృషి చేస్తున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. జల్ జీవన్ మిషన్ పథకం కింద మంజూరైన రూ.40 లక్షలతో ఓహెచ్‌ఆర్ ట్యాంక్, పైప్‌లైన్ నిర్మాణానికి, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కింద మంజూరైన రూ.20 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణాలు, చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి ఆదివారం పీవీఎల్ భూమి పూజ చేశారు. అనంతరం కుముదవల్లిలోని బీవీ రాజు కాలనీలో రూ.10 లక్షలతో నిర్మించిన డ్రెయిన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూపతిరాజు చంటి రాజు, ఉండి ఏఎంసీ చైర్మన్ బొక్కా వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ చేకూరి నరేంద్ర రాజు, సర్పంచ్ భూపతిరాజు వంశీకృష్ణంరాజు, భూపతిరాజు రమేష్ రాజు, పెన్మత్స శ్రీనివాసరాజు, పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు పెన్మత్స వెంకటరాజు (బాబు), శివకోడు హనుమంతరావు, పాల రాధాకృష్ణ, బొక్కా రాంబాబు, దుండి అశోక్ బాబు, విస్సాకోడేరు సొసైటీ చైర్మన్ గడ్డం జోషి, సర్పంచులు బొల్లా శ్రీనివాస్, జంగం సూరిబాబు, చింతపల్లి వెంకటనారాయణ, గొట్టుముక్కల శివాజీరాజు తదితరులు పాల్గొన్నారు.

సంస్కార హీనంగా టీడీపీ నేతల వైఖరి


మోరా జ్యోతి

ఆకివీడు: సభ్యత, సంస్కార హీనంగా టీడీపీ నేతల వైఖరి ఉందని స్థానిక నగర పంచాయతీ మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతి విమర్శించారు. ఇటీవల మంత్రి రోజాపై చేసిన ఆరోపణల్ని ఆమె తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ టీడీపీ నాయకులకు మహిళలంటే చులకనగా ఉందన్నారు. అన్న ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీ పార్వతిని మానసికంగా హింసించి పార్టీ నుంచి బయటకు పంపారని ఆరోపించారు. అవనిలో సగం మహిళలే ఉన్నారన్న విషయాన్ని టీడీపీ నాయకులు, ఆ పార్టీ నాయకుడు బండి సత్యనారాయణ గుర్తించాలన్నారు. రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారని, మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. స్థానిక సంస్థల్లోనూ, నామినేటెడ్ పదవుల్లోనూ, పార్టీ పదవుల్లో కూడా మహిళలకు 50 శాతం పదవులిస్తున్నారన్నారు. మహిళా పక్షపాతిగా ముందుకు వెళ్లుతున్న సీఎం వైఎస్ జగన్ పరిపాలన, వైఎస్సార్‌సీపీ నిర్ణయాల్ని చూసి తట్టుకోలేకపోతున్నారన్నారు. మహిళల్ని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నవారిపై కఠిన శిక్షలు పడే విధంగా అరెస్టులు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

పెనుగొండలో నిమజ్జనోత్సవాల సందడి


పెనుగొండలో గణనాథుని నిమజ్జనోత్సవం


ఆకట్టుకున్న వేషధారణలు

పెనుగొండ: ప్రతీ ఏటా పెనుగొండ కంబాల వారి వీధి, జవ్వాదివారి వీధిల్లో నిర్వహించే భారీ స్థాయి గణపతినిమజ్జనోత్సవం ఆదివారం కనుల పండుగగా నిర్వహించారు. కంబాల వారి వీధిలోనూ, జవ్వాదివారి వీధిలోనూ, వినాయకుని ఆలయం వద్ద గణపతి ప్రతిమలను ఆయా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అత్యద్భుతంగా ఏర్పాటు చేసిన ఎలుక వాహనంపై ఉంచి నిమజ్జనోత్సవం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేరళవాయిద్యాలు, డీజే వాయిద్యం, ఫుల్ బ్యాండులతో హోరెత్తించారు. ట్రాక్టర్లపై ఏర్పాటు చేసిన దేవతా మూర్తుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. పెనుగొండ, చెరుకువాడల్లో బాణసంచాకాల్పులతో ఉర్రూతలూగించారు. అనంతరం నరసాపురం కాలువలో నిమజ్జనం నిర్వహించారు.

18న ఆరోగ్య సురక్ష శిబిరం

నరసాపురం రూరల్: సీతారాంపుర సౌత్‌లో ఈ నెల 18న నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్‌హెచ్‌పీ శారారాణి కోరారు. క్యాంపు నిర్వహణకు ముందు నుంచి సచివాలయ పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లి ఏడు రకాల పరీక్షలను నిర్వహిస్తారన్నారు. 18న వైద్య శిబిరంలో స్పెషలిస్టు వైద్యులతో సేవలను అందిస్తామన్నారు.

క్రీడల్లో సత్తా చాటిన బేసిక్ స్కూలు విభిన్న ప్రతిభావంతులు


ప్రశంసా పత్రాలతో విభిన్న ప్రతిభావంతులు


క్రీడలలో ప్రతిభ చూపుతున్న దివ్యాంగులు

పెంటపాడు: పెంటపాడు ప్రభుత్వ పోస్టుబేసిక్ స్కూల్లో హైస్కూలు విద్య చదువుతున్న విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడల్లో ప్రతిభ కనపరిచారు. ఆ వివరాలను స్కూలు ప్రత్యేక విలీన విద్యా ఉపాధ్యాయిని సాయి స్వరూప వెల్లడించారు. భీమవరంలో చింతపాటి బాపిరాజు స్మారకోన్నత పాఠశాలలో రెండు రోజుల నుంచి విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు జిల్లాస్థాయి క్రీడాపోటీలు నిర్వహించారు. వారిలో పెంటపాడు ప్రభుత్వ బేసిక్ స్కూలుకు చెందిన 10 మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపారు. వీరిలో ముగ్గురికి స్వర్ణ పతకాలు, మరో ఏడుగురికి కాంస్య పతకాలు వరించాయి. వారికి జిల్లా సమగ్ర శిక్షణ జిల్లా అధికారులు, స్థానిక డీఎస్‌ఆర్ కళాశాల ప్రిన్సిపాల్, యాజమాన్యం చేతుల మీదుగా బహుమతులు పొందారు. ప్రత్యేక విద్యలో పాఠశాల సహాయకురాలిగా పనిచేస్తున్న సాయి స్వరూప వారి స్థాయి వైకల్యాన్ని అనుసరించి తగిన శిక్షణను అందించినందుకు మండల విద్యాశాఖాధికారులు టీవీ రామకృష్ణ, ఎం. శ్రీనివాస్‌తో పాటు, ప్రధానోపాధ్యాయుడు రాజేష్ ప్రత్యేకంగా అభినందించారు.

జిల్లా స్థాయి క్రీడల్లో ప్రతిభ

తాడేపల్లిగూడెం (టీఓసీ): సమగ్రశిక్ష ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో భీమవరంలో నిర్వహించిన దివ్యాంగుల క్రీడా పోటీల్లో తాడేపల్లిగూడెం దివ్యాంగ విద్యార్థులు ప్రతిభ చూపారు. భవిత సెంటర్ ప్రత్యేక ఉపాధ్యాయులు బాలీశ్వరయ్య మాట్లాడుతూ పరుగు పందెంలో వై.పాండురంగడు ప్రథమస్థానం, షాట్‌పుట్, త్రోబాల్ ఆటలో ఎం.ఎస్.సుందరం ప్రథమస్థానం, షాట్‌పుట్‌లో ఎస్‌కే చాందిని ప్రథమస్థానం, స్టాండింగ్ జంప్‌లో సాయితేజ తృతీయ బహుమతి గెలుపొందినట్లు చెప్పారు. సమగ్ర శిక్ష విలీన విద్య సమన్వకర్త సుబ్రహ్మణ్యం, సహాయ కోఆర్డినేటర్ శ్రీనివాస్, ప్రభాకర్, ఉప విద్యాశాఖాధికారి శ్రీరామ్ దివ్యాంగులకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. భవిత విద్యార్థులను పలువురు అభినందించారు.

సంచార వైద్యశాల ద్వారా 10 మందికి వైద్య సేవలు

తణుకు టౌన్: తణుకు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, నిషా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సంచార వైద్యశాల ద్వారా ప్రతీ ఆదివారం నిర్వహించే ఉచితవైద్య సేవల కార్యక్రమంలో బాగంగా ఆదివారం 10 వృద్ధులకు ఇళ్ల వద్దకే వెళ్లి వైద్య సేవలందించినట్లు అసోసియేషన్ కార్యదర్శి కేవీ సత్యనారాయణ తెలిపారు. ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ హుస్సేన్ అహ్మద్ ఆధ్వర్యంలో తణుకు పట్టణం, పైడిపర్రు, పాలంగి గ్రామాల్లో పర్యటించారని తెలిపారు. అసోసియేషన్ సభ్యుడు కర్రి లక్ష్మణ్‌రెడ్డి ఆర్థి సహాయంతో ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు.

హెల్మెట్ ధారణ తప్పనిసరి

తాడేపల్లిగూడెం (టీఓసీ): హెల్మెట్ ధరించడంతో సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందని ట్రాఫిక్ ఎస్సై వి.సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. పట్టణంలో ఆదివారం హెల్మెట్ ఉపయోగాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం వల్ల తమ ప్రాణాలు కోల్పోతున్నారని, అందరూ తప్పక హెల్మెట్ ధరించాలని కోరారు.

కేశవస్వామికి సామూహిక పూజలు

పెనుగొండ: రెండవ శ్రీరంగంగా పేరుగాంచిన కొఠాలపర్రులోని కేశవ స్వామి ఆలయంలో ఆది వారం అండమాన్, రాజమహేంద్ర వరం నుంచి వచ్చిన భక్తులు సామూహిక పూజలు నిర్వహించారు. స్థానాచార్యులు ముడుంబై రామానుజాచార్యులు, ఆలయ అర్చకులు ఎస్ వెంకటాచార్యులు ఆధ్వర్యంలో కేశవ స్వామికి నాలాయిర దివ్య ప్రబంధ పారాయణ చేశారు. స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మరంగంటి కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.